భక్తి ఉద్యమం..సామాన్యుల ముంగిట సాహిత్యం

శ్రీకృష్ణ భక్తిని, ప్రేమ తత్వాన్ని దేశసంచారం చేస్తూ ప్రముఖ భక్తి ఉద్యమకారుడు చైతన్యుడు (క్రీ.శ. 1485-1534) బెంగాలీ, ఒరియా భాషల్లో ప్రచారం చేశాడు. బెంగాల్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాల కు చెందిన ఎంతోమంది చైతన్యుడి బోధనలకు ఆకర్షితులై అతడి మార్గాన్ని అనుసరించారు. మాధవాచార్యుడు క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన వైష్ణవ భక్తుడు. తన బోధనలను కన్నడ భాషలో ప్రచారం చేశాడు. క్రీ.శ. 16, 17 శతాబ్దాల్లో మరాఠా ప్రాంతంలో భక్తి ఉద్యమం వ్యాపించడం వల్ల ఆ జాతి అంతా ఒక తాటిమీదకు వచ్చింది. 'మహా రాష్ట్ర ధర్మం'అనే ప్రత్యేక చింతనా సంప్రదాయం వ్యాప్తిలోకి వచ్చింది. జ్ఞానేశ్వరుడు, నామదేవుడు, తుకారాం, ఏకనాథుడు, రామదాసు... మొదలైన ప్రముఖ భక్తి ఉద్యమకారులు క్రీ.శ. 13వ శతాబ్దం నుంచి క్రీ.శ. 17వ శతాబ్దం మధ్యకాలంలో రాసిన గీతాలు 'అభంగాలు'. ఇవి మరాఠీ భాషలో గొప్ప ప్రాచుర్యం పొందాయి. జ్ఞానేశ్వరుడి 'అభంగా లు' పంజాబీ భాషలో ఉన్న 'గురుగ్రంథ సాహెబ్'లో స్థానం సంపా దించుకున్నాయి. భక్తి ఉద్యమ ప్రచారకులు సామాన్య ప్రజలకు అర్థ మయ్యే రీతిలో తమ బోధనల్ని ఆయా ప్రాంతీయ భాషల్లోనే కొనసా గించారు. ఉత్తరాదిన పంజాబీ భాష, పశ్చిమాన గుజరాతీ, తూర్పు ప్రాంతంలో బెంగాలీ, దక్కనులో మరాఠీ, మైసూరు ప్రాంతంలో కన్నడం, దక్షిణాదిలో తమిళం, ఆంధ్ర ప్రాంతంలో తెలుగు మొద లైన భాషలు అభివృద్ధి చెందాయి. వీటితో పాటు ఒరియా, అస్సామీ, సింధీ, మళయాళం, బ్రిజ్ భాషలకు ప్రాచుర్యం లభించింది.

దక్షిణ భారతదేశంలో.. శంకరాచార్యులు, రామానుజులు, మధ్వా చార్యులు, నింభార్కుడు, మాధవాచార్యులు, వల్లభాచా ర్యులు వంటి తాత్వికులు ప్రాంతీయ భాషాభివృద్ధికి తోడ్పడ్డారు. ఉత్తర భారతదేశం లో కబీరు, నానక్, చైతన్యుడు, దాదూద యాళ్, సూరదాసు, మీరా బాయి, తులసీదాసు, రామానందుడు గొప్ప బోధకులుగా ఖ్యాతిగాం చారు. మహారాష్ట్ర ప్రాంతంలో జ్ఞానదేవుడు, నామదేవుడు, ఏకనా థుడు, తుకారాం, రామదాసు వంటి భక్తి ఉద్యమకారులు నూతన సాహిత్యాభివృద్ధికి ప్రాణం పోశారు. తమిళ ప్రాంతంలో శైవ-వైష్ణవ భక్తుల్ని నాయనార్లు, ఆళ్వార్లు అంటారు. వీరు సంస్కృతంలో కాకుండా.. తమ మాతృభాష తమిళంలోనే దైవ సంకీర్తనలు రాశారు. హిందీ, తమిళ, తెలుగు, కన్నడ, బెంగాలీ, ఒరియా తదితర భాషల కవులు, రచయితలు సైతం ఇదే పద్ధతిని అనుసరించడం ద్వారా ప్రాంతీయ భాషల అభివృద్ధికి ప్రాణం పోశారు. ఫలితంగా హిందూ మతంలో నూతన భావాలు వెల్లివిరిశాయి. ఆనాటి తత్వ శాస్త్రజ్ఞులు, భారతీయ ప్రాంతీయ భాషల్ని సుసంపన్నం చేశారు. సామాన్య ప్రజ లు మాట్లాడే 'అపభ్రంశ' భాషల నుంచి ప్రాంతీయ భాషలు రూపొం దాయి. 'అపభ్రంశం' అంటే 'వికృతమైన' లేదా 'వక్రమైన' అని అర్థం. ఆనాడు విద్యాధికులైన ఉన్నత వర్గాలవారు మాట్లాడే ప్రాచీన సంస్కృత భాషకి బదులుగా.. జన సామాన్యం మాట్లాడే దేశ భాషల్ని



'అపభ్రంశ' భాషలని పిలిచారు. మరాఠీ, గుజరాతీ భాషల తొలి రూపం పశ్చిమ భారతదేశంలో.., బెంగాలీ తూర్పు ప్రాంతంలో వ్యాప్తిలో ఉండేవి.

1. పంజాబీ..

క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన 'మసూద్ ఫరీదుద్దీన్' అనే మార్మిక కవి పంజాబీ భాషలో కొత్తరకం గేయ రచనకు మార్గదర్శకుడయ్యాడు. క్రీ.శ. 15వ శతాబ్దం మలిదశ నాటికి పంజాబీ భాష పద్య రచనలో గురునానక్ గొప్ప సేవలందించాడు. తర్వాత వచ్చిన సిక్కు గురువులు ఎంతగానో పాటు పడ్డారు. క్రీ.శ. 1604లో గురు అర్జున్ 'ఆదిగ్రంథ్' ను సంకలనం చేశారు. మధ్యయుగం నాటి కవిత్వంలో మణిపూస అనదగిన 'సుఖామణి' సుదీర్ఘ గేయాన్ని గురు అర్జున్ పంజాబీ భాష లో రాశారు. గురుగోవింద్ సింగ్ కూడా మంచి రచనలు చేశారు. అనేక శృంగార రసభరిత గేయ రచనలు పంజాబీ భాషలో వచ్చాయి. అందు లో 'వారిధ్‌షా' రాసిన శృంగార కవిత్వం 'హీర్'(Hir) పంజాబీ భాష ను పరిపుష్టం చేసింది. గురునానక్ అతని శిష్యులు పంజాబీ- గురు ముఖ భాషలో ప్రబోధించారు.

క్రీ.శ. 1600-1800 సంవత్సరాల మధ్యకాలంలో పంజాబీ గద్య రచనలు, మత సంబంధమైన తాత్విక రచనలు విరివిగా వచ్చాయి. ఈ కాలంలోనే.. సంస్కృతం నుంచి అనేక తత్వ- మత గ్రంథాలు పంజాబీలోకి అనువాదమయ్యాయి. కర్నాల్ నుంచి వచ్చిన బీర్‌బన్ 'సత్నామీ' అనే భక్తి శాఖ స్థాపించాడు. సత్నామీల పవిత్ర గ్రంథం 'పోతీ'. సత్నామీలు మేవాడ్ (రాజస్థాన్) ప్రాంతంలో అధికంగా నివసించేవారు.

2. హిందీ..

హిందీ భాష క్రీ.శ. 7-10 శతాబ్దాల మధ్య ఆవిర్భవించింది. క్రీ.శ. 1206-1318లో హిందీ సాహిత్యంలో 'ఆదికళ' అనే గేయ పద్ధతి అమ ల్లో ఉండేది. ఈ ప్రక్రియ జానపద శైలిలో ఉంటుంది. దీన్నే హిందీ భాష మొదటి దశగా పేర్కొన్నారు. నరపతి నల్హ, అమీర్ ఖుస్రూలు ఈ 'ఆదికళ' ప్రక్రియ సాహిత్యాన్ని సృష్టించారు. రామానందుడు, కబీ రు హిందీ భాషలో తమ 'దోహాలు','సాకీలు' రచించి ప్రబోధించారు.

హిందీ సాహిత్యం రెండో దశ 'భక్తికళ' (క్రీ.శ. 1318–క్రీ.శ. 1643) : ఈ కాలంలోనే హిందీ సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. భక్తి ఉద్యమకారులు నిర్గుణ–సగుణ గుణ పద్ధతిలో గొప్ప సాహిత్యాన్ని సృష్టించారు. ఈ సాహిత్యమంతా 'మార్మిక వాదం' గురించే చెబుతుంది. కబీరు, గురునానక్, దాదూదయాల్, సుందరదాసు మొదలైన తాత్వికులు నిర్గుణ రీతిలో ప్రచారం చేశారు. 'రామచరిత మానస్' గ్రంథకర్త తులసీదాసు, 'సుర్‌సాగర్' రచయిత సూరదాసు, మీరాబాయి సగుణ మార్గ పద్ధతిననుసరించి రచనలు చేసి సామాన్య జనంలోకి సాహిత్యాన్ని తీసుకొని వెళ్లారు. రాధాకృష్ణ ప్రేమతత్వాన్ని మీరాబాయి 'బ్రిజ్ భాష'లో ప్రచారం చేసింది.

'మార్మికవాద' (Mystic poets) కవులుగా పేరుగాంచిన జయాసీ 'పద్మావతి', నూర్ మహ్మద్ 'ఇంద్రావతి' ఉత్మన్ రాసిన 'చిత్రావళి' గ్రంథాలు గొప్ప మార్మికవాద రచనలుగా ప్రసిద్ధికెక్కాయి. వీరే కాకుండా.. అనేకమంది లౌకికవాద కవులు హిందీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. అబ్దుల్ రహీంఖాన్– ఇ–ఖవన్ రాసిన 'దోహాలు' గొప్ప లౌకికవాద కవితలుగా పేరొందాయి.

మూడో దశ క్రీ.శ. (1643–1850) : ఈ దశ సాహిత్యం రీతి కళ (Riti kala) ('రీతి' అంటే ప్రేమని అర్థం) పద్ధతిలో వచ్చింది. 'రీతి' సాహిత్యంలో (ప్రేయసీ–ప్రేమికుడు) ప్రధాన కథావస్తువు. ఈ సాహిత్యంలో కేశవదాసు, చింతామణి, యతిరామ, బీహారీలు గొప్ప పేరు పొందారు.

3. ఉర్దూ..

ఉర్దూ భాష పుట్టుక అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో సైనిక శిబిరాలలో పారశీక–భారతీయుల భాష మిశ్రమం వల్ల ఆవిర్భవించింది. అనంతరం దక్కన్ ప్రాంతంలో బీజాపూర్, గోల్కొండ సుల్తానుల రాజ్యాల్లో విశేషంగా అభివృద్ధి చెందింది. ఉర్దూ భాషకు దక్కన్ ప్రాంతం పట్టుగొమ్మగా నిలిచింది.

క్రీ.శ. 15వ శతాబ్దంలో 'గెస్ ద రాజ్' అనే మార్మిక వాద సన్యాసి రాసిన 'మిరాజ్–ఉల్–అహిఖిన్' గద్య రచన దక్కన్ ఉర్దూ భాషలో మొట్టమొదటిది. దక్కన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఉర్దూ రచయితలు షా–మిరాన్ జీ షంసూల్– 'కుష్‌నామా' (Khush Namah), బుర్హనుద్దీన్ జనమ్ రాసిన 'ఇర్షాద్‌నామా' (Irshad Namah) దక్కన్ ఉర్దూ భాషను పరిపుష్టం చేశాయి. వీరిద్దరు బీజాపూర్‌కు చెందిన వారు. గోల్కొండ సుల్తాన్, హైదరాబాద్ నగర నిర్మాత మహ్మద్ కులీ కుతుబ్ షా 'కులియత్' అనే గ్రంథాన్ని ఉర్దూ భాషలో సంకలనం చేసిన మొట్టమొదటి గోల్కొండ నవాబుగా పేరు పొందారు. మహ్మద్ కులీ, ఘవాషీలు ' తూతినామా' (చిలుక గ్రంథం) రచయితలు. వీరు గొప్ప ఉర్దూ భాష పండితులుగా పేరు గాంచారు. మొగలుల కాలంలో ఉర్దూ భాష బాగా అభివృద్ధి చెందింది. ఈ కాలంలోనే దక్కన్ ఉర్దూ ఉత్తర భారతదేశంలో బాగా వ్యాపించింది. హతిమ్, మీర్జాజాన్–ఇ–జనుమ్, మీర్‌తాఖీ, మహ్మద్ రఫీ, సౌదా, మీర్ హసన్ క్రీ.శ. 18వ శతాబ్దంలో ఉత్తర భారత దేశంలో గొప్ప ఉర్దూ కవులుగా ప్రసిద్ధి గాంచారు.

4. ఒరియా..

ఒరియా భాష క్రీ.శ.8, 9 శతాబ్దాల నాటికే ప్రాచుర్యంలో ఉంది. అయితే ముఖ్యమైన ఒరియా రచనలన్నీ క్రీ.శ. 13–14 శతాబ్దాల మధ్యకాలంలో వెలువడ్డాయి. క్రీ.శ. 14వ శతాబ్దంలో సరళదాసు మహాభారతాన్ని ఒరియాలోకి అనువదించాడు. ఒరియా భాష రచయితలు పంచశాఖకు చెందిన బలరామదాసు, జగన్నాథ దాసులు. క్రీ.శ. 15వ శతాబ్దానికి చెందినవారు. చైతన్యుని భక్తి ఉద్యమం ఒరియా భాషపై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఇతర వైష్ణవ భక్తులు కూడా ఒరియా సాహిత్యాన్ని అభివృద్ధి చేశారు. ఒరియా భాషలో సుందర దాసు రాసిన 'సుందర విలాసం' ప్రసిద్ధ గ్రంథంగా నిలిచింది.

5. బెంగాలీ..

బెంగాలీ సాహిత్యం క్రీ.శ. 10–12 శతాబ్దాల మధ్యకాలంలో అభివృద్ధి చెందింది. ఈ కాలంలో సాహిత్యం ప్రధానంగా 'జానపద గేయ రూపం'లో ఉంది. 'సహజ' మతతాత్విక శాఖ సాహిత్య ప్రభావం దీనిపై పడింది. మహమ్మదీయులు క్రీ.శ. 13వ శతాబ్దంలో బెంగాల్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత సాహిత్యంలో రెండో దశ ప్రారంభమైంది. ఈ దశ 17వ శతాబ్దం వరకు కొనసాగింది. ఈ కాలంలో ప్రధానంగా బెంగాలీ సాహిత్యంలో మూడు ధోరణులు కన్పిస్తాయి.

1. వైష్ణవ గేయ సాహిత్యం
2. సంస్కృత గ్రంథాల అనువాదం, వాటి ఆధారంగా స్వతంత్ర రచనలు
3. మంగళ కావ్య రూపంలో దేవతలు తమ ప్రత్యర్థులను ఓడించిన తీరును వివరించే గ్రంథాలు

వైష్ణవ గేయ సాహిత్యంలో చండీదాసు, విద్యాపతి, చైతన్యుడు, గోవిందదాసు, కృష్ణదాస కవిరాజు గొప్ప రచయితలుగా పేరు పొందారు. క్రీ.శ. 16వ శతాబ్దంలో కృష్ణదాస కవిరాజు రచించిన 'చైతన్యచరితామృతం' గ్రంథం ఎంతో పేరు పొందింది. బెంగాల్ ముస్లిం సుల్తానుల ప్రోత్సాహంతో సంస్కృత గ్రంథాల అనువాదాలు, వాటి ఆధారంగా స్వతంత్ర రచనలు వెలువడ్డాయి. కాశీ–రామ సంస్కృత మహాభారతాన్ని బెంగాలీ భాషలోకి అనువదించాడు. రామాయణాన్ని 'క్రిష్టివాస ఓఝా' బెంగాలీ భాషలోకి అనువదించాడు. నజ్రత్ షా గౌర్ సుల్తాన్ మహాభారతాన్ని బెంగాలీలోకి అనువదింపజేశాడు. మంగళ కావ్యరూప పద్య రచనలో మాణిక్యదత్తుడు, ముకుంద రాముడు పేరు పొందారు. సంస్కృత భగవద్గీతను మాలాధారవాసు బెంగాలీలోకి అనువదించాడు. శ్రీకరనందుడు మహాభారతంలోని అశ్వమేధ పర్వాన్ని బెంగాలీలోకి అనువదించాడు. చైతన్యుని శిష్యుడు హరిదాసు ఒరిస్సా– బెంగాల్– ఉత్తరప్రదేశ్‌లలో భక్తి మార్గాన్ని ప్రచారం చేశాడు. ఇతడి బోధనలు 'దశమూల శ్లోకం' అనే గ్రంథంలో లభిస్తున్నాయి.

- ‘సుఖామణి’ అనే సుదీర్ఘ గేయాన్ని గురు అర్జున్ పంజాబీ భాషలో రాశాడు.
- కర్నాల్ నుంచి వచ్చిన బీర్బన్ ‘సత్నామీ’ అనే భక్తి శాఖ స్థాపించాడు.
- హిందీ భాషకు సంబంధించి నరపతి నల్హ, అమీర్ ఖుస్రూలు ‘ఆదికళ’ అనే జానపద ప్రక్రియ సాహిత్యాన్ని సృష్టించారు.
- ‘రామచరిత మానస్’ రాసిన తులసీదాస్, ‘సుర్‌సాగర్’ రాసిన సూరదాసు, మీరాబాయి సగుణ మార్గ పద్ధతిని అనుసరించి రచనలు సాగిస్తూ.. సామాన్యుల భాషలో సాహిత్య ప్రచారం చేశారు.
- పారశీక-భారతీయుల భాషల మిశ్రమం వల్ల ఉర్దూ భాష ఆవిర్భవించింది.
- మహ్మద్ కులీకుతుబ్ షా ‘కులియత్’ అనే గ్రంథాన్ని సంకలనం చేశాడు.
- సుందరదాసు రాసిన ‘సుందర విలాసం’ ఒరియా భాషలో ప్రసిద్ధ గ్రంథం.